www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -149 శుక్రవారం 9 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545




# నీరజ్ కు రజతం

2 లో

## హాకీలో కాంస్యం



పారిస్ ఒలింపిక్స్ లో ఒకే రోజు భారత్ కురెండు పతకాలు

# కొనసాగుతున్న పెట్టుబడుల ప్రవాహం



- వివింట్ ఫార్మా రూ. 400 కోట్ల పెట్టుబడి
- జీనోమ్ వ్యాలీలో ఇంజెక్టబుల్స్ కేంద్రం
- వేయి మందికి ఉద్యోగ అవకాశాలు..
- హైదరాబాద్ లో చార్లెస్ స్వాబ్ కంపెనీ
- అభివృద్ధి సెంటర్ ఏర్పాటుకు అంగీకారం

2లో.

తెలంగాణలో పెట్టుబడులకు పేరొందిన కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. పెట్టుబడుల సమీకరణ లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బృందం వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు జరుపుతోంది. హైదరాబాద్‌లోని జీనోమ్ వ్యాలీలో అత్యాధునిక ఇంజెక్టబుల్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి వివింట్ ఫార్మా కంపెనీ నేడు ముందుకొచ్చింది. రూ.400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే ఈ కంపెనీ దాదాపు వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

# మొన్న మేడిగడ్డ, నేడు సుంకిశాల ఆ పాపం బిఆర్ఎస్ దే

## ఉప ముఖ్యమంత్రి భట్టి





హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:

మేడిగడ్డ ప్రాజెక్టుతో పాటు సుంకిశాల పాపం బీఆర్ఎస్‌దేనని తెలంగాణ ఉప: ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆ నెపం వేరొకరి మీద వేయడం దారుణమని మండిపడ్డారు.


బీఆర్ఎస్ హయాం నాటి ప్రాజెక్టు డిజైన్లు లోపభూయిష్టంగా ఉన్నాయని వ్యాఖ్యానించారు. నాసిరకమైన కట్టడం, డిజైన్ లోపం కారణంగానే 2021లో బీఆర్ఎస్ హయాంలో చేపట్టిన సుంకిశాల రిటైనింగ్ వాల్ కూలిందని తెలిపారు.కూలే గోడలు కట్టించి మరొకరిపై బురద జల్లేందుకు యత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు .

తమ తప్పిదాలు, పాపాలను మరొకరిపై రుద్దేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 2021లో చేపట్టిన సుంకిశాల ప్రాజెక్టు గోడ కూలిందని, సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారని భట్టి తెలిపారు.%బీఆర్ఎస్ హయాంలోనే సుంకిశాల ప్రాజెక్టు చేపట్టారని విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని టీజీ ఎస్పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో వర్షాల దృష్ట్యా చేపట్టాల్సిన చర్యలపై డిప్యూటీ సీఎం : సమీక్షించారు.

మిగతా 2లో.

# యూపీఐలో చెల్లింపుల్లో కీలక మార్పును ప్రకటించిన ఆర్బీఐ



యూపీఐ ద్వారా పన్ను చెల్లింపు పరిమితి రూ.1 లక్ష నుండి రూ.5 లక్షలకు పెంపు గురువారం ప్రకటించిన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంతదాస్

2లో.

# లోక్ సభలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లు...

## విపక్షాల డిమాండ్‌తో జేపీసీకి బిల్లు!

### వక్ఫ్ చట్టం సవరణ బిల్లుకు మద్దతు తెలిపిన టీడీపీ, జేడీయూ, అన్నాడీఎంకే

### బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ, మజ్లిస్, కమ్యూనిస్ట్ పార్టీలు


హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:

కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును ప్రవేశపెట్టింది. ఈ బిల్లుకు టీడీపీ, జేడీయూ, అన్నాడీఎంకే మద్దతు తెలపగా, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ, మజ్లిస్, కమ్యూనిస్ట్ పార్టీలు వ్యతిరేకించాయి. వైసీపీ కూడా ఈ బిల్లును వ్యతిరేకించింది. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి (జేపీసీ) పంపించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి. విపక్షాల డిమాండ్‌కు కేంద్రం అంగీకరించింది. దీనిని జేపీసీకి పంపిస్తామని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. చట్టంలో కీలక మార్పులు తెచ్చే దిశగా కేంద్రమంత్రి కిరణ్ రిజిజు బిల్లును తీసుకువచ్చారు. దీని ద్వారా వక్ఫ్ పాలకవర్గాల్లో మరింత పాదర్శకత, జవాబుదారీతనం పెంచుతూ పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని తప్పనిసరి చేయనున్నారు. 1995 నాటి వక్ఫ్



చట్టంలో దాదాపు 40 సవరణలు చోటు చేసుకోనున్నాయి.ముస్లిం సమాజం నుంచి వస్తున్న డిమాండ్ మేరకు ఈ సవరణలు చేపడుతున్నట్లు కేంద్రం తెలిపింది. సచార్ కమిటీ సిఫార్సులోని అంశాలనే బిల్లులో పొందుపరిచినట్లు కిరణ్ రిజిజు చెప్పారు. 1976లోని ఎంక్వయిరీ రిపోర్ట్ వక్ఫ్ బోర్డులోని అక్రమాలను బయటపెడుతోందన్నారు. వక్ఫ్ బోర్డులకు రావాల్సిన ఆదాయం సరిగ్గా రావడం లేదన్నారు. వక్ఫ్ బోర్డు ఆదాయాలపై అందరికీ అవగాహన ఉందన్నారు. అయితే, ఈ బిల్లు దారుణమైనదని విపక్షాలు విమర్శిస్తున్నాయి.

# సీనియర్ పోలీసులకు పదోన్నతులు..




ప్రభుత్వం ఉత్తర్వులు

డీజీపీలుగా శివధర్ రెడ్డి, సౌమ్య మిశ్రా, షికా గోయల్, అభిలాష బిస్తి

డీజీ క్యాడర్ లో హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాసరెడ్డి

ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్

2లో.

# కొనసాగుతున్న పెట్టుబడులు ప్రవాహం

హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ , ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం వివింట్ కంపెనీ ప్రతినిధుల మధ్య జరిగిన చర్చల అనంతరం పెట్టుబడులకు సంబంధించి కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం జీనోమ్ వ్యాలీలో వివింట్ కంపెనీ ఆర్ అండ్ డీ కేంద్రం ఉంది. సుమారు రూ. 70 కోట్లతో నెలకొల్పిన ఈ సదుపాయాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విస్తరించేందుకు కంపెనీ ప్రణాళికలు రూపొందించింది. అందులో భాగంగా హైదరాబాద్ లో తన మొదటి తయారీ కర్మాగారాన్ని స్థాపించనుంది.జీనోమ్ వ్యాలీలో పెట్టుబడులకు వివింట్ ఫార్మా ముందుకు రావటంపై ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తం చేశారు. లైఫ్ సైన్సెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. తెలంగాణలో అన్ని పరిశ్రమలకు అనుకూల



వాతావరణం ఉందని, జీనోమ్ వ్యాలీ ఔషధ కంపెనీలను తప్పకుండా ఆకర్షిస్తుందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.
ఫైనాన్షియల్ సర్వీసెస్ రంగంలో ప్రపంచంలో పేరొందిన చార్లెస్ స్వాబ్ కంపెనీ హైదరాబాద్ లో టెక్నాలజీ డెవలప్?మెంట్? సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. భారత్లోనే ఈ కంపెనీ నెలకొల్పే మొదటి సెంటర్ ఇదే కావటం విశేషం.
డల్లాస్ లో ముఖ్యమంత్రి , మంత్రి శ్రీధర్ బాబు లు ఛార్లెస్ స్వాబ్ కంపెనీ సీనియర్ ఎగ్జిక్యూటివ్ లు డెన్నిస్ హోవార్డ్ , రామ బొక్కా రథ్యంలో ప్రతినిధులు చర్చలు జరిపారు.
ఈ సందర్భంగా టెక్నాలజీ అండ్ డెవలప్?మెంట్? సెంటర్ ఏర్పాటుపై కీలక నిర్ణయాన్ని వెల్లడించారు. హైదరాబాద్‌లో ఈ కేంద్రం ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని రేవంత్ రెడ్డి ఇచ్చారు. కంపెనీ కార్యకలాపాలను వేగవంతం చేసేందుకు అవసరమైన మార్గదర్శనం చేస్తామని చెప్పారు. తమ కంపెనీ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతుకు కంపెనీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు ఛార్లెస్ స్వాబ్ తుది అనుమతుల కోసం వేచి చూస్తోంది. త్వరలోనే తమ ప్రతినిధి బృందాన్ని హైదరాబాద్‌కు పంపించనున్నట్లు తెలిపింది. ఈ కంపెనీ విస్తరణతో ఆర్థిక సేవల రంగంలోనూ హైదరాబాద్ ప్రపంచం దృష్టిని ఆకర్షించనుంది.

# యూపీఐలో చెల్లింపుల్లో కీలక మార్పును ప్రకటించిన ఆర్బీఐ

ముంబై,ఆగస్టు 8:ఆగస్టు 8ప్రజావినికిడి:
విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్పులు చేర్పులు చేయకుండా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. పరపతి విధాన కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. రెపోరేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కూడా రెపో రేటును ఆర్‌బీఐ యథాతథంగా కొనసాగిస్తూ వస్తోంది. ఆర్‌బీఐ బెంచ్‌మార్క్ వడ్డీ రేటును యథాతథంగా కొనసాగించడం ఇది 9వ సారి కావడం గమనార్హం. ద్రవ్యోల్బణం, వృద్ధి అనేవి రెండూ కూడా సమానంగా అభివృద్ధి చెందుతున్నాయి. అయినప్పటికీ ఆహార ధరల విషయమంలో అప్రమత్తత అవసరమని శక్తికాంత దాస్ పేర్కొన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎంపీసీ తొలిసారిగా సమావేశమైంది. మొత్తంగా చూస్తే ఇది 50వ సమావేశం. ఈ సమావేశంలో మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురిలో నలుగురు పాలసీ రేటును యథాతథంగా ఉంచాలనే నిర్ణయానికి అనుకూలంగా ఓటు వేశారని శక్తికాంత దాస్ చెప్పారు. ముఖ్యంగా.. సెంట్రల్ బ్యాంక్ నుంచి బ్యాంకులు డబ్బు తీసుకునే రేటు. రెపో రేటు స్థిరంగా ఉండటంతో మన రుణ వాయిదాలో ఎలాంటి మార్పులు చేర్పులు ఉండబోవు. రెపో రేటు తగ్గితే మన హోమ్ లోన్, పర్సనల్ లోన్, కార్ లోన్ వాయిదా తగ్గుతుంది. ఆర్‌బీఐ చివరిసారిగా గతేడాది



ఫిబ్రవరిలో రెపో రేటును మార్చింది. ఆ తర్వాత 0.25 శాతం పెరిగి 6.50 శాతానికి చేరుకుంది. ఆహార పదార్థాల ధరలు పెరగడంతో ఏప్రిల్ - మే వరకూ స్థిరంగా ఉన్న ద్రవ్యోల్బణం.. జూన్‌లో మళ్లీ పెరిగింది. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం కాగా.. ఒకటి, రెండు, నాలుగో త్రైమాసికంలో 7.2 శాతం, మూడో క్వార్టర్‌లో 7.3 శాతంగా ఉండే అవకాశం. ఆహార ద్రవ్యోల్బణం అనేది నైరుతి రుతుపవనాల కారణంగా దిగొచ్చే అవకాశం ఉంది. 2024-25లో ద్రవ్యోల్బణం 4.5 శాతం.. రెండో త్రైమాసికంలో 4.4శాతం.. మూడో త్రైమాసికంలో 4.7శాతం .. నాలుగో త్రైమాసికంలో 4.3 శాతంగా ఉండవచ్చు. భారత కరెన్సీ రూపాయి మారకం విలువ విషయానికి వస్తే.. పరిమిత శ్రేణిలోనే ఉంది. భారత విదేశీ మారక నిల్వలు ఆగస్టు రెండు నాటికి రికార్డ్ స్థాయిలో 675 బిలియన్ డాలర్లకు చేరవచ్చు. రిటైల్ ఇన్వెస్టర్లకు ప్రత్యామ్నాయ పెట్టుబడి అవకాశాలు ఒకవైపు పెరుగు తుంటే.. బ్యాంకుల డిపాజిట్లు తగ్గుతున్నాయి. ఈ నేపథ్యంలో బ్యాంకులు క్రెడిట్ డిమాండ్‌ను అందుకోవ డంలో ఇబ్బంది పడుతున్నాయి. వ్యక్తిగత రుణ వితరణలో గణనీయ వృద్ధిని పర్యవేక్షించాల్సిన అవసరం ఉంది.
టూపప్ లోన్లు, బంగారు రుణాలను ఇవ్వడంలో ఆర్థిక సంస్థలు పెద్దగా నిబంధనలను పాటించడం లేదు. ఇలాంటి వాటిని అరి కట్టాలి. ఇక ఆర్బీఐ సమావేశంలో పలు కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా ట్యాక్స్ టాక్స్ పేమెంట్లపై యూపీఐ లిమిట్‌ను పెంచుతూ నిర్ణయం తీసున్నారు. గతంలో రూ. లక్ష రూపాయలు ఉండే యూపీఐ లిమిట్‌ను రూ.5 లక్షలకు పెంచినట్టు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ తెలిపారు. అంటే ఇప్పుడు యూపీఐ ద్వారా ఒకేసారి రూ. లక్ష వరకూ చెల్లించవచ్చు. కేవలం కొద్ది గంటల్లోనే చెక్ క్లియరెన్స్‌కు చర్యలు తీసుకోవాలని ఆర్‌బీఐ గవర్నర్ ప్రతిపాదించారు. పాత ఇంటి రుణంపై అదనపు రుణం తీసుకుంటున్న తీరుపై శక్తికాంత దాస్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇకపై
ట్యాక్స్ చెల్లించేవారు రూ.5 లక్షల వరకూ ఎలాంటి ఇబ్బందీ లేకుండా యూపీఐతోనే చేయవచ్చు. దీనికి ఎలాంటి అదనపు చార్జీలు వేయరు. చెల్లింపులు డెబిట్ లేదంటే క్రెడిట్ కార్డులతో చేస్తే మాత్రం కొంత చార్జీలు పడతాయి. ఆర్బీఐ ఇలా చార్జీలు పెంచడమనేది కొత్తేమీ కాదు.. గతంలోనూ పలు మార్లు పెంచింది. అంతకుముందు 2023 డిసెంబర్‌లోనే హాస్పిటల్, ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్స్ వంటి వాటికి చేసే యూపీఐ పేమెంట్ లిమిట్‌ను ఆర్బీఐ రూ. 5 లక్షలకు పెంచింది. ప్రస్తుతం పన్ను చెల్లింపుల పరిమితిని కూడా పెంచేసింది. సాధారణ యూపీఐ ట్రాన్సాక్షన్ లిమిట్ విషయంలో మాత్రం మార్పేమీ చేయలేదు. అది గరిష్టంగా రూ. లక్ష మాత్రమే ఉంది.

# పారిస్ ఒలింపిక్స్ లో ఒకే రోజు
# భారత్ కురెండు పతకాలు

హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
గత ఒలింపిక్స్ లో బంగారు పతకాలు విజేత నీరజ్ కు ఈ ఒలింపిక్స్ లో సిల్వర్ మెడల్ లభించింది. జావిలిన్ త్రో విభాగం లో జరిగిన ఫైనల్స్ లో పాక్ కు చెందిన నదీం బంగారు పతకాన్ని ఎగరేకుపోయాడు. నీరజ్ రెండో స్థానానికి పరిమితమై రజతం గెలుచు కున్నాడు
గోల్డ్ మెడల్ సాధించిన అర్షద్ నదీమ్ పురుషుల జావెలిన్ త్రోలో 92.97 మీటర్ల విసిరి కొత్త రికార్డు సృష్టించాడు. ఇదే అతడి బెస్ట్ త్రో. నీరజ్ గత మార్క్ ను దాటినా నదిమ్ దరిదాపులలోకి చేరుకోలేక పోయాడు. నీరజ్ 89. 45 మీటర్లు మాత్రమే విసిరి సెకండ్ ప్లేస్ కు పరిమితమయ్యాడు . దీంతో సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు..కాంస్య పతకం అండర్సన్ పీటర్స్ కు లభించింది.
నీరజ్ మొత్తం 6 త్రో లు చేస్తే అందులో నాలుగు ఫౌల్స్ చేయడంతో పసిడి కలకు దూరమయ్యాడు.





పారిస్ ఒలింపిక్స్ లో భారత్ కు నాలుగో పతకం లభించింది. భారత పురుషుల హాకీ జట్టు కాంస్యం సాధించింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్ లో భారత్ 2-1 తేడాతో స్పెయిన్ ను ఓడించింది. సూపర్ ఫామ్ లో ఉన్న భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ సింగ్ రెండు గోల్స్ తో భారత్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఈ మ్యాచ్ 18వ నిమిషంలో మార్క్ మిరాలెస్ చేసిన గోల్ తో స్పెయిన్ బోణీ కొట్టింది. అయితే, హర్మన్ ప్రీత్ 30, 33వ





నిమిషాల్లో రెండు గోల్స్ చేసి భారత్ ను 2-1తో ఆధిక్యంలో నిలిపాడు. ఇక, సెకండ్ హాఫ్ లో ఇరు జట్లు ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి. మొత్తమ్మీద భారత్ తన స్థాయికి తగ్గట్టుగా ఆడి పారిస్ ఒలింపిక్స్ లో మూడో స్థానంలో నిలవడం ద్వారా కాంస్యం కైవసం చేసుకుంది. కాగా, భారత హాకీ జట్టు గోల్ కీపర్ శ్రీజేశ్ కు ఇదే చివరి మ్యాచ్. శ్రీజేశ్ తన అంతర్జాతీయ కెరీర్ కు ఈ మ్యాచ్ తో రిటైర్మెంట్ ప్రకటించాడు.హాకీ, షూటింగ్ లో ఈ మెడల్స్ లభించాయి.

# ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులకు పదోన్నతులు..



హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
తెలంగాణ పోలీస్ శాఖలో సీనియర్ అధికారులు పదోన్నతులు పొందారు. ఐదుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డీజీపీ, డీజీ హోదా లభించింది. అదనపు డీజీలుగా ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారులు శివధర్ రెడ్డి, సౌమ్య మిశ్రా, షికా గోయల్, అభిలాష బిస్తి లకు డీజీపీలుగా, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డికి ప్రభుత్వం డీజీగా పదోన్నతి కల్పించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఈరోజు (గురువారం) ఉత్తర్వులు జారీ చేశారు.హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, ఇంటెలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డితో పాటు సీఐడీ చీఫ్ షికా గోయల్, జైళ్ల శాఖ చీఫ్ సౌమ్య మిశ్రా, తెలంగాణ పోలీస్ అకాడమి డైరెక్టర్ అభిలాష బిస్తి అవే స్థానాల్లో కొనసాగుతారని ఆదేశాల్లో సీఎస్ పేర్కొన్నారు.

## మొన్న మేడిగడ్డ, నేడు సుంకిశాల
# ఆ పాపం బిఆర్ఎస్ దే

ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.సుంకిశాల ప్రాజెక్టు బీఆర్ఎస్ హయాంలోనే చేపట్టారు. సాగర్‌లో నీళ్లు వచ్చినందునే గోడ కూలిందని ఆరోపిస్తున్నారు. నీళ్ల కోసమే కదా సాగర్ కట్టింది. గత ప్రభుత్వ ప్రాజెక్టు డిజైన్లు ఎంత లోపభూయిష్టంగా ఉన్నాయో దీని ద్వారా అర్థమవుతోందన్నారు .మీ(బీఆర్ఎస్) కట్టడాలు, మీ పాలన ఏ రకంగా ఉందో స్పష్టంగా అర్థమవుతోంది. సుంకిశాల ప్రాజెక్టు మేం కట్టింది కాదు, మా హయాంలో చేపట్టిన ప్రాజెక్టు కాదు. మేడిగడ్డతో పాటు సుంకిశాల పాపం మీ(బీఆర్ఎస్)కే చెందుతుందని వ్యాఖ్యానించారు.
.తెలంగాణలో పెట్టుబడులకు కార్పొరేట్ పరిశ్రమలు ముందుకు వస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్ గ్లోబల్ సిటీగా ఎదుగుతోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి వ్యవస్థను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే టోల్‌ఫ్రీ నంబర్ 1912కు తెలపాలని భట్టి సూచించారు. వర్షాకాలం దృష్ట్యా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించామని గుర్తు చేశారు. కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తుందని చెప్పారు. మరోవైపు, పదోన్నతుల విషయంలో ఉద్యోగులతో చర్చించాలని ఆదేశించామని డిప్యూటీ సీఎం తెలిపారు.

## కొత్త రేషన్ కార్డుల జారీ కోసం
# కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సీతారామ పనుల పరిశీలన**



సత్తుపల్లి,ఆగస్టు 8ప్రజావినికిడి:గత ప్రభుత్వం దిగిపోయే నాటికి రాష్ట్రానికి రూ.7.19లక్షల కోట్ల అప్పులున్నాయని, తమ ప్రభుత్వం అసలు, వడ్డీ కింద ప్రతి నెలా సుమారు రూ.6వేల కోట్లు బ్యాంకులకు చెల్లిస్తోందని రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనిసవారెడ్డి చెప్పారు. రూ.31వేల కోట్ల రుణ మాఫీ చేసే స్థితిలో రాష్ట్రం లేకపోయినా రైతును రాజు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఆగస్టు 15తో రైతు రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద జరుగుతున్న సీతారామ ఎత్తిపోతల పథకం పనులను మంత్రి పొంగులేటి గురువారం పరిశీలించారు.
ప్రాజెక్టులోని సొరంగంలోకి వెళ్లి పనులను పరిశీలించి అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ పేరిట గత ప్రభుత్వం పెద్ద ఎత్తును ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని ఆరోపించారు. తాము నిధులను పొదుపు చేస్తూ ప్రాజెక్టు పనులను వీలైనతం త్వరగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. వందల కోట్లు ఖర్చు చేసినా గత ప్రభుత్వం ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని, అన్నీ అనుకూలిస్తే 15వ తేదీనే సీఎం చేతులమీదుగా తాము ప్రాజెక్టును ప్రారంభిస్తామని చెప్పారు. అర్హులందరికీ త్వరలో రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ కార్డులు ఇస్తామన్నారు. అలాగే, 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నెలాఖరులో ప్రారంభిస్తామని చెప్పారు.

# 26 గేట్లు ఎత్తడంతో కృష్ణమ్మ పరుగులు

నల్లగొండ,ఆగస్టు 8ప్రజావినికిడి: నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ఉధృతి కొనసాగుతున్నది. దీంతో 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. 22 గేట్లు 5 అడుగులు, 4 గేట్లు 10 అడుగుల మేర ఎత్తి నీటిని విడిచిపెడుతున్నారు. సాగర్‌లోకి 2.53 లక్షల క్యూసెక్కుల వరద వస్తున్నది. 2.69 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగుకాగా ప్రస్తుతం 585.30 అడుగులుగా ఉన్నది. ప్రాజెక్టు గరిష్ట నీటి నిల్వ 312.50 టీఎంసీలు కాగా, ఇప్పుడు 298.30 టీఎంసీలుగా నమోదయింది. సాగర్ నుంచి భారీగా వరద వస్తుండటంతో దిగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు పూర్తిగా నిండింది. జలాశయంలోకి 2.57 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండగా, 11 గేట్ల ద్వారా 2.30 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 175 అడుగులు కాగా, ప్రస్తుతం 167.9 అడుగుల వద్ద ఉన్నది. 45.77 టీఎంసీలకుగాను 35.50 టీఎంసీల నీరు నిల్వ ఉంది.నాగార్జునసాగర్ వద్ద సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలిపోయింది. ఆగస్టు 1న జరిగిన ఈ ఘటనను అధికారులు గోప్యంగా ఉంచారు. కార్మికులు షిఫ్టు మారే సమయంలో ఈ ఘటన జరగడంతో పెను ప్రమాదం తప్పింది. సుంకిశాల రిటెయినింగ్ వాల్ కూలడంతో పంప్ హౌస్ క్షణాల్లో జల దిగ్బంధమైంది. హైదరాబాద్‌లో తాగునీటి అవసరాల కోసం సుంకిశాల పథకం చేపట్టారు. సొరంగాల్లోకి జలాలు రాకుండా రక్షణగా రిటెయినింగ్ వాల్ నిర్మించారు. సాగర్ జలాశయం డెడ్ స్టోరేజీ నుంచి జలాల తరలింపునకు సుంకిశాల పథకం చేపట్టారు.

# సాగర్‌కు కొనసాగుతున్న వరద ప్రవాహం



# ఫోర్త్ సిటీ రావడంతో

## మీర్ ఖాన్ పేటకు గ్రామానికి మహాదశ..



ప్రజావినికిడి,(కందుకూరు):
కందుకూరు మండలం.మీర్ ఖాన్ పేట గ్రామం,రాష్ట్ర ప్రభుత్వం ముచ్చర్ల లో కొత్త నగరం చేపట్టినట్లయితే ఆ పరిసర ప్రాంతాలలో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి ఇప్పుడు ముచ్చర్ల ప్రకటనతో ఇండ్లు భూములు ధరలు ఒక్కసారిగా పెరుగుతాయని రియల్ ఎస్టేట్ వర్గాలు చెబుతున్నారు ముఖ్యంగా ముచ్చర్ల సమీపంలోని మీర్ ఖాన్ పేట.కడ్తాల్, కందుకూరు. తుమ్మలూరు మహేశ్వరం నాగిరెడ్డి గూడ ముక్త మాదారం నేదునూరు గూడూరు పంజ గూడ.వంటి ప్రాంతాలలో భూముల ధరలు పెరగనున్నాయి ముఖ్యంగా ఫోర్త్ సిటీ రావడంతో మీర్ ఖాన్ పేట గ్రామానికి మహాదశ వచ్చిందని కాకి నరసింహ ముదిరాజ్ అన్నారు ఇక్కడ ఉన్న భూములకు మరింత భూమి విలువ పెరుగుతుందని కాలుష్య రహితంగా ఫోర్త్ సిటీ రావడం చాలా సంతోషదగ్గ విషయం అన్నారు కాకి నరసింహ ముదిరాజ్ తెలిపారు.

# వ్యాపార రంగాలలో యువత ఉన్నత స్థాయికి ఎదగాలి

## : ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మల్లికార్జున బ్లాంకెట్ హల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు.బ్లాంకెట్ హల్ నిర్వాహకులు ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డికి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ, మల్లికార్జున బ్లాంకెట్ హల్ విజయంతంగా ముందుకు నడవాలని రాబోయే రోజుల్లో మరిన్ని హల్స్ ఏర్పాటు చేసి వ్యాపార రంగంలో ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరాలని వారికి భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ తోడుండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమం లో మల్లికార్జున బ్లాంకెట్ హల్ నిర్వాహకులు



పాండు,నరేష్,అన్వేష్,సాయి కిరణ్
బిఆర్ఎస్ యువ నాయకులు,మధు, సుధీర్,గుట్ట రాజు, గోపాల్,ప్రవీణ్ , శబరీష్,ప్రకాష్, ఉదయ్,సాయి,మధు, ఇంద్ర రెడ్డి,ఇంతియాజ్, అభిలాష్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# పాడిరైతులు మేలు జాతి పశువులను పెంచుకోవాలి...

## హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ..

ప్రజావినికిడి,(షాద్ నగర్):
పాడి రైతులు మేలు జాతి పశువులను పెంచుకొవాలని హెరిటేజ్ జోనల్ హెడ్ సత్యనారాయణ,రీజినల్ హెడ్ నర్సింగ్ రావ్ అన్నారు.వారు హెరిటేజ్ డైరీ అధ్వర్యంలో విట్యాల గ్రామంలో పాడి రైతు అవగాహన సదస్సు లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన పాడిరైతులనుద్దేశించి మాట్లాడుతూ హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అందిస్తున్న రైతు రుణాలు సద్వినియోగం చేసుకొని మెలు జాతి పాడి సంపదను పెంపొందించుకొవాలని సుచించారు. పశువులకు కావలసిన పోషక విలువలతో కూడిన పశువుల దానాను వినియోగించుకొని నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని రైతులకు సూచించారు.అందుకు హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.తమ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని హెరిటేజ్ ద్వరా పాడి రైతులకు పశువుల దాణా,క్యాల్షియం, మినరల్ మీక్షర్,నట్టల నివారణ మందులను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా హెరిటేజ్ వెట్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా పశువుల అరొగ్యం పట్ల నిపుణులైన డాక్టర్ల ద్వార ఉచిత సూచనలు సలహాలు పొందవచ్చని తెలిపారు.అందుకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్ ను కూడా ఆయన అందించారు.రైతులు తమ తమ గేదెలకు ఇన్సూరెన్స్ తప్పకుండా చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఎఫ్ డబ్ల్యు ఏ బానోతు శ్రీనివాస్,ఏరియా మేనేజర్ వెంకటేశం, హెరిటేజ్ డైరీ మేనేజర్ సందీప్ రెడ్డి,సూపర్ వైజర్ రాజమహేందర్ రెడ్డి పాల సేకరణ ప్రతినిధి నందు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.






# స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్

ప్రజావినికిడి,(కొత్త పేట) :
గురువారంరోజు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా న్యూ నాగోల్ కాలనీలో నాళాల శుభ్రత అలాగే పూడికతీత కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో లిస్థానిక కార్పొరేటర్ శ్రీ నాయికోటి పవన్ కుమార్ అలాగే ఈ శ్రీనివాస్,డి ఈ నవీన్ కుమార్,ఏ ఈ మాతృ నాయక్, పాల్గొన్నారు అనంతరం కాలనీలలో నాళాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఎప్పటికప్పుడు పూడికలు తీయాలని కార్పొరేటర్ గారు తెలియజేశారు.ప్రతి ఒక్కరూ పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉండేలా చూసుకోవాలనీ అన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, జ్ఞాన కుమార్, రవీందర్,నాయకులు గీతా రెడ్డి,గట్టు మహేష్, విజయ,భారతి,జవన్ ధనరాజ్,ఎస్ ఎఫ్ఎ శివ,తదితరులు పాల్గొన్నారు.




# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్..



ప్రజావినికిడి,నాగోల్ : నాగోల్ డివిజన్ పరిధిలోని వెంకటరమణ కాలనీ లో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం లో భాగంగా 4వ రోజు నాళాల క్లీనింగ్ కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ యాదయ్యఅలాగే నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ లో నాలాల పరిశుభ్రత పెంపొందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ద్వారా అన్ని ఇంటి స్థాయిలో, కమ్యూనిటీ స్థాయిలో చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు డివిజన్ పరిధిలోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఎంతగానో సహాయపడతాయని ఆరోగ్యకరమైన వాతావరణం సృష్టించడానికి ఎంతగానో సహాయపడతాయని అన్నారు.ఈ కార్యక్రమం లో ఈ ఈ రమేష్ బాబు వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు,చింతల సురేందర్ యాదవ్,కేశిరెడ్డీ పద్మ రెడ్డి,నరేందర్ రెడ్డి,శివకుమార్ తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఐఏఎస్ ని కలిసి డివిజన్ సమస్యలను వివరించిన

## ఎమ్మెల్యే రాజసింగ్ జిహెచ్ఎంసి బీజేపీ కార్పొరేటర్లు,







ప్రజావినికిడి(షాద్ నగర్):
గురువారంరోజు హైదారాబాద్ కమిషనర్ ఆమ్రపాలి ఏ ఎస్‌లి గారిని కలిసి కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి సమస్యలను వివరించి వినతి పత్రాలు అందజేసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ శ్నాయికోటి పవన్ కుమార్ కొత్తపేట డివిజన్ పరిధిలోని జలమండలి అధికారులు డ్రైనేజీ లైన్ కోసం తవ్వి డ్రైనేజ్ పనులు పూర్తయిన తర్వాత రోడ్డు మరమ్మత్తులు చేయకుండా వదిలేశారని జలమండలి అలాగే జిహెచ్ఎంసి అధికారుల మద్య సమన్వయం లేక కాలనీలలో రోడ్లన్నీ నిర్మానుష్యంగా గుంతలు గుంతలు మారాయి,గతంలో కౌన్సిల్ సమావేశంలో ప్రశ్నించినందుకు కోటి డెబ్బై ఆరు లక్షల వరకు జలమండలి శాఖకు రోడ్ కట్టింగ్ కి డబ్బులు కట్టాలని జిహెచ్ఎంసి నోటీసు ఇచ్చిన పనులు జరగడంలేదని వర్షాకాలంలో రోడ్లన్నీ బురదగా మారి ప్రజలు నడవలేని స్థితిలో ఉన్నారని కమిషనర్ కార్పొరేటర్ పవన్ కుమార్ వివరించారు.

గాయత్రి పురం, నాగేశ్వర్ నగర్, శ్రీ రామలింగేశ్వర కాలనీ, బృందావన్ కాలనీ మీదుగా మూసి నది వరకు బాక్స్ డ్రైనేజ్ లైన్ గత సంవత్సరంలో ప్రారంభించి పనులు సగంలోనే అర్ధాంతరంగా అసంపూర్తిగా ఆపివేయడం జరిగింది. దిగువన దాదాపు 9 కాలనీలకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం కావడం వలన కాలనీవాసులకు ఎంతో ఇబ్బందికరంగా మారుతున్నది, వెంటనే బాక్స్ డ్రైనేజీ పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు,రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 2 నుండి 5 వరకు మూడు అడుగుల ఆర్ సి సి పైప్ లైన్ అంచనా మరియు న్యూ నాగోల్ కాలనీ రోడ్ నెంబర్ 10 నుండి సమతాపురి కాలనీ బాక్స్ డ్రైనేజీ వరకు నూతన మూడు అడుగుల ఆర్ సి సి పైప్ లైన్ అంచనా వేసి మంజూరు చేయాలని కోరారు.కొత్తపేట డివిజన్ పరిధిలోని 49 కాలనీలు ఉండటంతో శానిటైజేషన్ సిబ్బందులు తక్కువగా ఉండటం వల్ల కాలనీలన్నీ సరైనటువంటి శుభ్రత లేకపోవడంతో దోమలు ఎక్కువగా వస్తున్నాయి ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు, వెంటనే కొత్తపేట డివిజన్లో సానిటైజేషన్ సిబ్బందులను పెంచవలసిందిగా కోరారు.

కొత్తపేట డివిజన్ పరిధిలోని శివమ్మ నగర్ కాలనీ,శ్రీ శివ శంకర్ కాలనీలో కమ్యూనిటీ హాల్స్ లేక కాలనీ వాసులు ఇబ్బందులు పడుతున్నారు,ప్రజల అవసరాలమేరకు నూతన కమ్యూనిటీ హాల్ మంజూరు చేయవలసిందిగా కోరారు.

అలాగే కొత్తపేట డివిజన్ పరిధిలోని వున్నటువంటి జిహెచ్ఎంసి స్థలలను గుర్తించి వాటి చుట్టూ కంచెను ఎర్పాటు చేయవలసిందిగా కోరారు.

కొత్తపేట్ డివిజన్ పరిధిలో లోతట్టు ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి.భారీ వర్షాలు కురుస్తుండడంతో కాలనీలలో గుంతలు ఏర్పడి జలమయంగా మారుతున్నాయి, ఎటువంటి ప్రమాదకర సంఘటనలు జరగకుండా తగినటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# కెసిఆర్ "కల్యాణ లక్ష్మి" పథకం. ప్రతి పేదింటి ఆడబిడ్డలకు ఒక వరం

## : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ..




ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):125 – గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన "కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్" చెక్కుల పంపిణీ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై 341 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఇంటిలోని ఆడబిడ్డ తల్లిదండ్రులకు భారం కాకూడదని మెట్టినింట గౌరవాన్ని పొందాలనే ఆలోచనతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలలో నా భూతో... నా భవిష్యత్.... అనే విధంగా ప్రవేశపెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాలని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో అబ్దుల్ రహమాన్ ఖాన్, డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున్ రావు, కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, ఆర్.ఐ లు రజనీకాంత్, రేణుక,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక



# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### శంభీపూర్ రాజు..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు.నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు గురువారం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.

# ఎనుముల తిరుపతి రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు...

### పార్టీ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి.



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతి రెడ్డి పుట్టినరోజు సందర్భంగా గురువారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొని పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొలన్ రాజశేఖర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి,కొలన్ బాలరెడ్డి,పంగా శ్రీనివాసరావు తదితర నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# బండి శ్యామ్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు..

### కాంగ్రెస్ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
మాజీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి శ్యామ్ గౌడ్ బర్త్ డే సందర్భంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డిఈ కార్యక్రమంలో వంశీకృష్ణారెడ్డి, మండవ శివకుమార్ లోవ కుమార్,బాబురావు పాల్గొన్నారు

# గచ్చిబౌలిలో ట్రాఫిక్ ఆంక్షలు

హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ పోలీస్ కమిషనర్ జోయల్ డేవిస్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆంక్షలు అమలులో ఉంటాయని తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ ఆంక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యామ్నాయమార్గాల్లో వెళ్లాలని కోరారు.బయోడైవర్సిటీ జంక్షన్ నుంచి ఐఐఐటి జంక్షన్ వైపు వెళ్లే వాహనాలు బిచ్చారెడ్డి స్వీట్స్(టెలీకాం నగర్) నుంచి గచ్చిబౌలి జంక్షన్ నుంచి ఐఐఐటి జంక్షన్ వైపు వెళ్లాలి.ఐఐఐటి జంక్షన్ నుంచి బయోడైవర్సీటీ జంక్షన్ బైపాస్ ఫ్లైఓవర్ నుంచి గచ్చిచౌలి జంక్షన్ నుంచి బయోడైవర్సిటీ జంక్షన్ వైపు వెళ్లాలి.

# జీడిమెట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛధనం- పచ్చదనం కార్యక్రమం..



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చ దనం కార్యక్రమంలో భాగంగా గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా కమిషనర్ నర్సింలు,ఏఎంఓహెచ్ భార్గవ్అలాగే ప్రజాప్రతినిధులతో కలిసి 132 డివిజన్ జీడిమెట్ల విలేజ్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం చాలా మంచికార్యక్రమమని,ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని,మొక్కలు నాటడం వల్ల సమాజానికి చాలా ఉపయోగమని, ఆయన అన్నారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి డి.సి.సి ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విధిగా మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించాలని తెలిపారు.మొక్కలు నాటడం వల్ల మన పరిసరాలు పచ్చధనంతో నిండి ఉంటాయని,అదే విధంగా మన పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని,మన చుట్టు ప్రక్కన పరిసరాలుఎప్పటికప్పుడు శుభ్రం చేసుకొని స్వచ్ఛ ధనంతో ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో , డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి ప్రవీణ్ కుమార్.కమ్మరి సంతోష్ కుమార్, మధుసూదన్ రెడ్డి, బాలప్ప,రంగయ్య, పెంటయ్య,పుల్లం రాజు,నర్సింగ్ రావు, డిజె.కిరణ్,లక్ష్మి, పద్మాలక్ష్మి, శ్యామల మరియు తదితరులు పాల్గొన్నారు.ం

# బుద్ధదేవ్ భట్టాచార్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించిన

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ సభ్యులు...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ పొలిట్ బ్యూరోసభ్యులు పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ బుద్ధదేవ్ భట్టాచార్య గురువారం ఉదయం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతికి సంతాపంగా సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ కార్యాలయంలో బుద్ధదేవ్ చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ అత్యుత్తమ కమ్యూనిస్టు నాయకుడు,మాజీ పొలిట్ బ్యూరో సభ్యుడు అలాగే బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య ఈ రోజు ఉదయం 8.20 గంటలకు మరణించారని ఆయన లేని లోటు పశ్చిమ బెంగాల్ ప్రజలకే కాకుండా సిపిఎం పార్టీ కూడా పూడ్చలేనిదని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్రంలో ఉన్న పేదలకు భూసంస్కరణలు అమలుచేసి భూమి లేని పేదలకు భూములు ఇచ్చి పేదల పక్షాన నిలిచాడని బెంగాల్ రాష్ట్రంలో లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వంలో పేదలకు విద్యా వైద్యం ఉపాధి అవకాశాల కల్పనలో ముందు వరుసలో ఉండేవారని పార్టీ పట్ల ఆయనకున్న అంకితభావం,ఆదర్శాలు మరియు అతని ముందుచూపు ఎల్లప్పుడూ,తమకు మార్గదర్శకంగా నిలుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రావుల స్వాతి,ఈ.దేవదానం, ఎస్కే బురాన్, తిమ్మప్ప,సంతోష్, రమణ,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రి కి శంఖుస్థాపన.

- వైద్య వృత్తి పవిత్ర మైనది. వైద్య వృత్తి కి న్యాయం చేయాలి .
-వైద్య వృత్తి లో బాధ్యత , జవాబు దారితనం కల్గి ఉండాలి.
-తెలంగాణ లో ప్రతి పౌరునికి నాణ్యత తో కూడిన
-ఉచిత వైద్యం అందించడం ప్రభుత్వ ధేయం .
-ఆరోగ్య రీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిది.
-దవాఖానా పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి .
-ప్రైవేటు దవాఖానా లు మెడికల్ చట్టాలను పాటించాలి
:తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ..



ప్రజావినికిడి,(సంగారెడ్డి):
తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని ఆకస్మిక చేశారు.
ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఔట్ పేషెంట్ వార్డును మంత్రి పరిశీలించారు . ఆసుపత్రిలో శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని పరిశుభ్రత పాటించాలని ఆసుపత్రి సూపర్డెంట్ కోసం సూచించారు.ఈ సందర్భంగా మెడిసిన్ స్టాక్ రూమ్ లో డయాలసిస్ సెంటర్ ని మంత్రి పరిశీలించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాల లో అధ్యాపకులతో మేడికో లతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో త్వరలో 500 పడకల ఆసుపత్రి కి శంకుస్థాపన చేసుకుందామన్నారు. వైద్య వృత్తి చాలా పవిత్రమైందని,దానిని బాధ్యత జవాబుదారితనంతో నిర్వర్తించాలన్నారు. రోగులతో సమిష్టిగా కలిసిపోతూ వైద్య వృత్తికి న్యాయం చేయాలని వైద్య విద్యార్థులకు సూచించారు. తెలంగాణలో పేదవానికి,జబ్బు పడ్డ ప్రతి పౌరునికి నాణ్యతతో కూడిన ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు.
సంగారెడ్డి
చుట్టుపక్కల నుంచి వచ్చే నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యరీత్యా సంగారెడ్డి గుండెకాయ లాంటిదని అన్నారు.
దవాఖానా పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.ప్రైవేటు దవాఖానాలు ఇష్టారాజ్యంగా వైద్యం చేయకుండా మెడికల్ చట్టాలను పాటించాలని సూచించారు. జిల్లా హాస్పిటల్ లో అన్ని పరికరాలు యంత్రాలు అందుబాటులో ఉండాలన్నారు. ప్రజలందరూ ప్రభుత్వ దవాఖానా లో వైద్యం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ దవఖానాలో అనుభవం గల వైద్యులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. డయాలసిస్ బెడ్లు పెంచాలని,రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దవఖాన ఆవరణలో పెండింగ్ లో ఉన్న హాస్టల్ భవనాలను,అసంపూర్తిగా ఉన్న భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు, ట్రై నీ కలెక్టర్ మనోజ్ టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గా రెడ్డి, మునిసిపల్ చైర్మన్ విజయలక్ష్మి , ఆర్ డి ఓ వసంత కుమారి,డి ఏం ఈ డా: ఎన్.వాణి, జి జి హెచ్ సూపరెంటెండెంట్ డా:అనిల్,జి ఏం సి ప్రిన్సిపాల్ డా:సుధా, డి ఏం %ఌ%హెచ్ ఓ డా: గాయత్రీ ,టి పి సి సి ప్రెసిడెంట్ జగ్గారెడ్డి , ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.4

# 19వ డివిజన్ పరిధి హైలాండ్ హెూమ్స్ వద్ద స్వచ్ఛధనం- పచ్చధనం కార్యక్రమం..

### మొక్కలు నాటిన మేయర్ కొలన్ నీలగోపాల్ రెడ్డి..



ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):
స్వచ్ఛధనం పచ్చధనం కార్యక్రమంలో భాగంగా గురువారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ , కమిషనర్ రామకృష్ణారావు, కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్ ,ప్రజాప్రతినిధులతో కలిసి 19వ డివిజన్ పరిధిలో హైలాండ్ హెూమ్స్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని పలు మొక్కలు నాటి, చుట్టు ప్రక్కల ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్,ఫాగింగ్,మరియు యాంటీ లార్వాల్ (దోమలు అలాగే ఇతర కీటక నాశిని)చర్యలు నిర్వహించడం జరిగింది.అనంతరం పలు రకాల మొక్కలను స్థానిక కాలనీ వాసులకు అందజేసారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, వర్షాకాలం దృష్ట్యా దోమలవలనకలిగేడెంగ్యూ,మలేరియా వ్యాధుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించి,ఎక్కడా కూడా నీరు నిలవకుండా కార్పొరేషన్ ఆయా డివిజన్ల పరిధిలో దోమల వ్యాప్తి నివారణకు ఫాగింగ్,బ్లీచింగ్ పౌడర్,ఆయిల్ బాల్స్,కెమికల్ స్ప్రే వంటి చర్యలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.అదే విధంగా పరిసరాల పరిశుభ్రత పరిరక్షణ కోసం మనమందరం కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయలక్ష్మి సుబ్బారావు,ఆగం రాజు ముదిరాజ్,కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్,సీనియర్ నాయకులు తలారి సాయి ముదిరాజ్, ఎన్ఎంసి. ఆయా విభాగాల అధికారులు సిబ్బంది,స్థానిక కాలనీ అసోసియేషన్ సభ్యులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613




# కాపాడండి

**కుంకీ ఏనుగులను పంపి.. నిలువరించండి**
**కర్నాటక అటవీ మంత్రికి పవన్ వినతి**
**అడవులను నరికి స్మగ్లింగ్ చేసేలా సినిమాలు**
**గతంలో అడవులను కాపాడేలా హీరోయిజం**
**పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో వైరల్ అవుతున్న విమర్శలు**
**పుష్పలో బన్నీ పాత్ర గురించే అంటూ కామెంట్లు**
**ఎవరినీ ఉద్దేశించి కాదంటూ నాదెండ్ల వివరణ**

బెంగుళూరు,ఆగస్టు 8ప్రజావినికిడి:
చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలో ఏనుగుల బీభత్సం సృష్టించి, ఆస్థి, ప్రాణ నష్టం చేస్తున్న క్రమంలో ఏనుగుల మందలను తరిమేందుకు, కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను పంపించాలని కర్ణాటక రాష్ట్రాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడేందుకు పవన్ బెంగళూరు వెళ్లారు. కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలోను, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు ఊళ్ళ మీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయని, ప్రాణ హాని కలిగిస్తున్నాయని, ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమని బి. ఖండ్రేకు తెలిపారు. ఈ కుంకీ ఏనుగులు కర్ణాటక అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని, కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇవ్వాలని పవన్ కళ్యాణ్ కోరారు. దీనిపై కర్ణాటక అటవీ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లా పరిధితో పాటు ఇటు పార్వతీపురం ప్రాంతంలో ఏనుగుల సమస్య ఇబ్బందికరంగా మారింది. అవి ఊళ్ళ మీదకు వచ్చి రైతులు కష్టపడి పండించుకున్న పంటలను నాశనం చేస్తున్నాయి. ఫలితంగా ఎంతో మంది నష్టపోతుండగా.. కొంత ప్రాణహాని కూడా ఉంటోంది. ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరమడం కోసం కుంకీ ఏనుగులు అవసరం అని భావిస్తున్నారు. ఆ కుంకీ ఏనుగులు కర్ణాటక వద్ద ఉండగా.. 6 కుంకీ ఏనుగులు మన రాష్ట్రానికి ఇచ్చేలా కర్ణాటక అటవీ శాఖను పవన్ కళ్యాణ్ కోరారు. ఈ విషయంపై ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో చర్చించారు. ఇంకా ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో కూడా ఇరువురు చర్చలు జరిపినట్లు తెలిసింది. స్మగ్లింగ్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఖండ్రేతో పవన్ చర్చలు జరిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో ఎర్ర చందనం దోపిడీని అరికట్టవచ్చని పవన్ తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ కట్టడి కోసం కలిసి పని చేయాలని కోరారు. ఇదే సందర్భంలో పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో సినిమాల్లో హీరోలు అడవులను కాపాడేలా వ్యవహరించి హీరోయిజం చూపేవారని కానీ, ఇప్పుడు పరిస్థితి మారిందని అన్నారు. ఇప్పుడు అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేయడం హీరోయిజం అయిందని వ్యాఖ్యానించారు. తాను సినీ రంగానికి చెందిన వాడినే అయినప్పటికీ పరిస్థితులు ఎలా మారిపోయాయో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ 40 ఏళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం అంటూ పవన్ ప్రశ్నించారు. గురువారం కర్ణాటక పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అయింది. గురువారం పవన్ బెంగళూరులో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖండ్రేతో భేటీ అయ్యారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలను అల్లు అర్జున్ పుష్ప సినిమాను ఉద్దేశించే చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. పుష్ప సినిమా పూర్తిగా ఎర్రచందనం స్మగ్లింగ్ చుట్టే తిరుగుతుంది. అందులో హీరో అయిన అల్లు అర్జున స్మగ్లింగ్ చేస్తూ హీరోయిజం ప్రదర్శిస్తుంటాడు దీంతో అల్లు అర్జున్ ను టార్గెట్ చేసి పవన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు.

## ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం..
# యువకుడి మృతి

హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
ఔటర్ రింగ్ రోడ్డుపై గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఓఆర్ఆర్ ఎస్ఎఎస్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న ఓఆర్ఆర్ వద్ద రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. గుర్తుతెలియని వ్యక్తి రోడ్డు దాటడంతో వాహనం ఢీకొట్టింది. మృతిచెందిన వ్యక్తి బ్లూల్ కలర్ షర్ట్, గ్రే కలర్ ప్యాంట్ వేసుకున్నాడు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు నార్సింగి పోలీస్ స్టేషన్ 9490617189, 9491039034లో సంప్రదించాలని కోరారు.

# దసరాకు కొత్త టీచర్లు

హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
రాష్ట్రంలో దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు. సెప్టెంబర్ చివరి నాటికి డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల నియామక ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది. రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించిన డిఎస్‌సి పరీక్షలు ఈనెల 5వ తేదీతో ముగిసాయి. గత 18వ తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలను 55 కేంద్రాలలో షిఫ్టుల వారీగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు. డిఎస్‌సి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా ప్రశ్నాపత్రాలకు సంబంధించిన ప్రాథమిక కీ లను ఒకటి రెండు రోజుల్లో విడుదల చేయనున్నారు. అనంతరం ప్రాథమిక కీ లపై అభ్యంతరాలను స్వీకరిస్తారు. నిపుణుల కమిటీ అభ్యర్థుల నుంచి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన తర్వాత ఆయా ప్రశ్నాపత్రాల తుది కీ ఖరారు చేస్తారు.
ఈ ప్రక్రియ దాదాపు రెండు వారాలలో ముగియనుంది. ఈసారి ఆన్‌లైన్ విధానంలో డిఎస్‌సి నిర్వహించిన నేపథ్యంలో తుది కీ ఖరారైన వారం పది రోజుల్లో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంటుంది. అంటే సెప్టెంబర్ నెలలో డిఎస్‌సి ఫలితాలు వెలువడే అవకాశాలు కనిపిస్తున్నాయి. డిఎస్‌సి ఫలితాలు వెలువడిన తర్వాత ఆయా పోస్టులకు 1:3 నిష్పత్తిలో




సర్టిఫికెట్ వెరిఫికేషన్ నిర్వహించి ఉపాధ్యాయ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ ఏడాది అక్టోబర్ 12వ తేదీన దసరా పండుగ ఉన్నది. సెప్టెంబర్ చివరి నాటికి ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయితే దసరా నాటికి కొత్త టీచర్లు విధుల్లో చేరనున్నారు.
డిఎస్‌సికి 87.61 శాతం హాజరు నమోదు
డిఎస్‌సి పరీక్షలకు మొత్తం 2,79,957 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో 2,45,263(87.61 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు 1,61,745 మందికి 1,37,872 (85.24 శాతం), సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్‌జిటి) పోస్టులకు 88,005కి 81,053 (92.10 శాతం), లాంగ్వేజ్ పండిట్ పోస్టులకు 18,211కు 16,092(88.36 శాతం), పిఇటి పోస్టులకు 11,996కు 10,246(85.41 శాతం) మంది హాజరయ్యారు. రాష్ట్రంలో తొలిసారి కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సిబిటి) విధానంలో డిఎస్‌సి పరీక్ష నిర్వహించారు.

### కొత్త టీచర్లు వచ్చే వరకు తాత్కాలికంగా సర్దుబాటు

ఉపాధ్యాయ నియామక ప్రక్రియ పూర్తయి కొత్త టీచర్లు విధుల్లో చేరేంతవరకు ప్రస్తుతం ఉన్న టీచర్లను పాఠశాల విద్యాశాఖ సర్దుబాటు చేసింది. ఇటీవల జరిగిన ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీల తర్వాత కొన్ని పాఠశాలల్లో టీచర్లు ఎక్కువగా ఉండగా, మరికొన్ని పాఠశాలల్లో తక్కువగా ఉన్నారు. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సమీప పాఠశాలల్లో ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేశారు. కొత్త టీచర్లు వచ్చిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించనున్నారు. కొత్త టీచర్లు విధుల్లో చేరిన తర్వాత విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల కేటాయించేందుకు పాఠశాల విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.

# సోమేశ్ కుమార్‌కు సిఐడి నోటీసులు

హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
సిఐడి అధికారులు దూకుడు పెంచారు. జిఎస్‌టి కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకునే అవ కాశం కనిపిస్తోంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌తో పాటు ఈ కేసుతో సంబంధం ఉన్న మరికొందరికి నోటీసులు ఇచ్చేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. కొద్ది రోజుల్లోనే వీరికి నోటీసులు అందించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. మొదట ఈ కేసు దర్యాప్తును హైదరాబాద్ సిసిఎస్ పోలీసులు చేపట్టారు. కేసు తీవ్రత దృష్ట్యా ప్రభుత్వం ఈ కేసును సిఐడికి అప్పగించింది. సిసిఎస్ నుంచి ఎఫ్‌ఐఆర్ ఆధారంగా కేసు నమోదు చేసిన సిఐడి అధికారులు దర్యాప్తును ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా సిఐడి అధికారులకు కీలక సమాచారం అందినట్లు తెలుస్తోంది. ఈ సమాచారం మేరకే మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ సహా నిందితులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్వీస్ టాక్స్ అదనపు కమిషనర్ ఎస్‌వి కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబు, ప్లియాంటో టెక్నాలజీస్ కంపెనీ నిర్వాహకులకు నోటీసులు అందించేందుకు



అధికారులు సిద్ధమవుతున్నారు. స్పెషల్ ఇనిషియేటివ్స్ వాట్సాప్ గ్రూపు ద్వారా సోమేశ్ కుమార్ సర్వీస్ టాక్స్ అధికారులు విశ్వేశ్వరరావు, శివరామ ప్రసాద్, శోభన్ బాబులకు ఆదేశాలు ఇచ్చినట్లు సిఐడి అధికారులు ఆధారాలను సేకరించినట్లు చెబుతున్నారు. కమర్షియల్ టాక్స్ సెంట్రల్ కంప్యూటర్ వింగ్ జాయింట్ డైరెక్టర్ రవి కనూరి అందించిన ఆడిట్ రిపోర్ట్ ఆధారంగా దర్యాప్తును సిఐడి అధికారులు చేపట్టారు. ఇన్పుట్ టాక్స్ క్రెడిట్ చెల్లింపుల్లో రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ సహా 75 కంపెనీలకు లబ్ధి చేసినట్లు ఆధారాలను సేకరించారు. ఈ కుంభకోణంతో ప్రభుత్వ ఖజానాకు సుమారు 1000 కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు సిఐడి అధికారులు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించారు. సిఐడి దర్యాప్తు ముమ్మరం అయితే కీలక అంశాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ కేసును సిఐడి అధికారులు ప్రత్యేకంగా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. తెలంగాణ ప్రభు త్వం కూడా ఈ కేసుపై సీరియస్ గానే దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పెద్దలు ఈ కేసు విషయంలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసు కుంటున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేశారని ప్రభుత్వం భావించిన నేపథ్యంలోనే దీనిపై విచారణ చేపట్టింది. వీలైనంత వేగంగా విచారణ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్న నేపథ్యంలో సిఐడి అధికారు లు దూకుడు పెంచారు. కొద్దిరోజుల్లోనే నోటీసులు అందించి వారిని విచారించేందుకు సిఐడి అధికారులు సిద్ధమవుతున్నారు. సదరు అధికారుల ను విచారించిన తర్వాత కీలక అంశాలు బయటపడే అవకాశం ఉందని చెబుతున్నారు.

## కాంగ్రెస్ హయాంలో పంచాయతీలు
# నిర్లక్ష్యానికి గురవుతున్నాయి

### : హరీశ్‌రావు




హైదరాబాద్ ఆగస్టు 8ప్రజావినికిడి:
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీలు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నాయని బిఆర్ఎస్ ఎంఎల్ఎ, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. పెండింగ్ బిల్లులు చెల్లించకపోవడంతో పారిశుద్ధ్య నిర్వహణ కష్టంగా మారిందని తాము చెబుతుంటే రాష్ట్ర ప్రభుత్వం ఉలిక్కి పడుతుందని ఆక్షేపించారు. తాము పదేపదే అబద్ధం చెబుతున్నామని మంత్రి సీతక్క అంటున్నారని, అసలు ఏది అబద్ధం..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం 9వ నెలలోకి అడుగుపెడుతున్నా గ్రామ పంచాయతీలకు ఇప్పటికి 9 పైసలు కూడా చెల్లించలేదనేది అబద్ధమా..? అని నిలదీశారు. ఈ మేరకు హరీశ్‌రావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్రం నుంచి ఉపాధి హామీ, హెల్త్ మిషన్ వంటి పథకాల కింద వచ్చిన రూ.2,100 కోట్ల నిధులను గ్రామాలకు ఇవ్వకుండా దారి మళ్లించింది అబద్ధమా..? అని అడిగారు. 15వ ఆర్థిక సంఘం నుంచి వచ్చిన రూ. 500 కోట్ల రూపాయలు నిధులు గ్రామ పంచాయతీలకు ఇవ్వకుండా ఆపింది అబద్ధమా..? అని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధం ఆటకెక్కడం అబద్ధమా..?..గ్రామాల్లో పారిశుద్ధ లోపంతో డెంగీ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులు ప్రబలడం అబద్ధమా..?..8 నెలలుగా జెడ్‌పిటిసి, ఎంపిటిసిలను గౌరవ వేతనం ఇవ్వకపోవడం అబద్ధమా..? అని నిలదీశారు. మాజీ గ్రామ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం ఛలో సచివాలయం పిలుపునిస్తే వారిని పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారని మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో గ్రామ పంచాయతీలకు నెలనెలా రూ. 275 కోట్లు, సంవత్సరానికి రూ. 3,300 కోట్ల నిధులు విడుదల చేసింది నిజం కాదా..? అని మంత్రి సీతక్కను అడిగారు. ఈ ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించకుండా సమస్యలు పరిష్కరించకుండా ప్రతిపక్షాల గొంతు నొక్కాలనుకోవడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఎనిమిది నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయన్నది పచ్చి నిజం అని, ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని గ్రామ పంచాయతీలకు వెంటనే నిధులు విడుదల చేయాలని హరీశ్ రావు కోరారు.

# బెంగాల్ మాజీ సిఎం బుద్ధదేవ్ భట్టాచార్య కన్నుమూత

కోల్‌కతా ఆగస్టు 8ప్రజావినికిడి:
పశ్చిమబెంగాల్ మాజీ ముఖ్యమంత్రి బుద్ధదేవ్ భట్టాచార్య వృద్ధాప్య సమస్యలతో గురువారం కోల్‌కతాలోని స్వగృహంలో ఉద యం 8.30 గంటలకు కన్నుమూశారు. 80 ఏళ్ల బుద్ధదేవ్‌కు భార్య మీరా, కుమార్తె సుచేతన ఉన్నారు. ఆమె లింగమార్పిడి శస్త్ర చికిత్స చేయించుకుని కుమారుడుగా ఉంటున్నారు. వైద్య పరిశోధనకు ఆయన భౌతిక కాయం దానం ఇచ్చినందున ప్రజలు అంతిమ నివాళి అర్పించిన తరువాత శుక్రవారం ఆస్పత్రికి తరలిస్తారని సిపిఎం రాష్ట్రకార్యదర్శి మొహమ్మద్ సలీం చెప్పారు. 2000 నుంచి 2011 వరకు రాష్ట్రముఖ్యమంత్రిగా బుద్ధదేవ్ పరిపాలించారు. 2011 ఎన్నికలలో ఆయన పార్టీ నేతృత్వం లోని 34 ఏళ్ల లెఫ్ట్‌ఫ్రంట్ ప్రభు త్వం పరాజయం పొందింది. దాంతో బుద్ధదేవ్ తన రెండుగదుల ఇంటికే పరిమితమై రాజకీయాలకు దూరమయ్యారు. చూపు మందగించి ఊపిరితిత్తుల వాధితో బాధపడుతున్నారు. శ్వాసకోశ సమస్యలతో చికిత్స పొందుతున్నారు. కోల్‌కతా లోని ప్రెసిడెన్సీ కాలేజీ పూర్వ విద్యార్థి అయిన బుద్ధదేవ్ రాజకీయాల్లోకి రాకముందు ఉపాధ్యాయుడిగా పనిచేశారు.
1977లో మొట్టమొదటసారి కాశిపుర్‌బెల్గాచియా నుంచి ఎమ్ఎల్ఎగా ఎన్నికయ్యారు. అంచెలంచెలుగా ఎదిగి జ్యోతిబసు ప్రభుత్వంలో



సాంస్కృతిక శాఖ మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. 1982 ఎన్నికల్లో ఓడిపోయినా పార్టీలో ఆయన స్థాయి పెరిగింది తప్ప తగ్గలేదు. 1987 లో జాదవ్‌పూర్ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. 2001,2006 అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపించారు. 2000 లో జ్యోతిబసు తరువాత ముఖ్యమంత్రిగా పదవిని చేపట్టారు. బాలీగంజ్ లోని చిన్న ఇంట్లోనే నివసిస్తూ ఏడవ ముఖ్యమంత్రిగా విధులు నిర్వర్తించేవారు. సిఎంగా ఉన్నప్పుడు కూడా బంగ్లా కొనేందుకు నిరాకరించారు. ఐదు దశాబ్దాల పాటు రాజకీయాల్లో కొనసాగి 18 ఏళ్లు మంత్రిగా, 11 ఏళ్లు సిఎంగా ఉన్నా ఆయనకు సొంత బంగ్లా, కారు లేకపోవడం ఆయన నిరాడంబర జీవితానికి నిదర్శనం. ఆయన తన జీతాన్ని కూడా పార్టీ ఫండ్‌కు అందజేసేవారు. పరిశ్రమలకు సిపిఎం వ్యతిరేకం అన్న ముద్రను చెరిపేసి పారిశ్రామికీకరణను ప్రోత్సహించారు.

### ప్రధాని మోడీ సంతాపం

ప్రధాని మోడీ భట్టాచార్య మృతికి తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. "రాజకీయ యోధుడైన ఆయన అంకిత భావంతో రాష్ట్రానికి సేవ చేశారు. ఆయన కుటుంబీకులకు, అభిమానులకు విషాదభరిత హృదయంతో సంతాపం తెలియజేస్తున్నాను. ఓంశాంతి " అని ప్రధాని నివాళులు అర్పించారు.
చిరకాలం గుర్తుంటారు : మమతాబెనర్జీ
"భట్టాచార్య తాను చేసిన సేవలకు చిరకాలం గుర్తుంటారు. గత కొన్ని దశాబ్దాలుగా భట్టాచార్య నాకు తెలుసు. గత కొన్ని సంవత్సరాలుగా ఆయన అస్వస్థతతో ఇంటికే పరిమితం అయినప్పుడు అనేక సార్లు ఆయనను సందర్శించాను "అని మమత తన ఎక్స్ పోస్ట్‌లో వెల్లడించారు.

# నాగచైతన్య , శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం

## వివరాలు వెల్లడించిన తండ్రి నాగార్జున




టాలీవుడ్ హీరో నాగచైతన్య , నటి శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం జరిగింది. దీనికి సంబంధించిన ఫొటోలను నటుడు నాగార్జున సోషల్‌మీడియాలో పంచుకున్నారు. నా తనయుడు నాగచైతన్య, శోభితా ధూళిపాళ్ల నిశ్చితార్థం ఈరోజు ఉదయం 9.42 గంటలకు జరిగింది. ఈ విషయాన్ని మీ అందరితో పంచుకోవడం సంతోషంగా ఉంది. మా కుటుంబంలోకి ఆమెను సంతోషంగా ఆహ్వానిస్తున్నాం. నూతన జంటకు నా అభినందనలు. వీరి జీవితం సంతోషం, ప్రేమతో నిండాలని కోరుకుంటున్నా 8.8.8 అనంతమైన ప్రేమకు నాంది అని నాగార్జున పేర్కొన్నారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందించారు. కొత్త జంటకు శుభాకాంక్షలు తెలిపారు. నాగచైతన్యకు గతంలో నటి సమంతతో పెళ్లయ్యాక కొంతకాలానికి వ్యక్తిగత కారణాల వల్ల వారిద్దరూ విడిపోయారు. చై-శోభిత ఎంతోకాలం నుంచి స్నేహితులుగా ఉన్నారు. ఇక సినిమాల విషయానికి వస్తే.. శోభిత ధూళిపాళ్ల 2013లో ఫెమినా మిస్ ఇండియా టైటిల్ విన్నర్‌గా నిలిచారు. 2016లో సినీ రంగంలోకి ప్రవేశించారు. ప్రస్తుతం టాలీవుడ్, బాలీవుడ్‌తో పాటు హాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. నాగచైతన్య 'తండేల్'తో బిజీగా ఉన్నారు. చందూ మొండేటి దర్శకత్వంలో ఇది రూపొందుతోంది.



# ఒకే ఫ్రేములో ముగ్గురు దిగ్గజ నటులు

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న అతికొద్ది మాలీవుడ్ నటుల్లో ఒకడు ఫహద్ ఫాసిల్. పుష్ప ది రైజ్ సినిమాతో తెలుగులో సూపర్ ఫేం సంపాదించాడు. ఈ క్రేజీ యాక్టర్ గురువారం పుట్టినరోజు జరుపుకుంటుండగా.. ఇండస్ట్రీ ప్రముఖులు, కోస్టార్లు, అభిమానులు శుభాకాంక్షలు తెలియ జేసారు. తమిళ సూపర్‌స్టార్ రజినీకాంత్ నటిస్తోన్న వెట్టైయాన్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు ఫహద్ ఫాసిల్. షూటింగ్ సమయంలో భారతీయ సినిమా సూపర్ స్టార్లు అమితాబ్ బచ్చన్, రజినీకాంత్‌తో ఫహద్ ఫాసిల్ కలిసి దిగిన స్టిల్ ఒకటి ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. ముగ్గురు స్టార్ హీరోలను ఒకే ఫ్రేమ్‌లో చూసిన అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. బర్త్ డే సందర్భంగా ఇప్పటికే వెట్టైయాన్ నుంచి ఫహద్ ఫాసిల్ లుక్ విడుదల చేయగా.. కాలేజ్ స్టూడెంట్‌లా బ్యాగ్ వేసుకొని హాయ్ చెప్తున్నట్టు ఉన్న పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతోంది. మరోవైపు పుష్ప ది రూల్ లుక్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది.జై భీమ్ ఫేం టీజే జ్ఞానవేళ్ దర్శకత్వం వహిస్తున్న వెట్టైయాన్ మూవీలో దుషారా విజయన్, రితికా సింగ్ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. మంజు వారియర్, రానా దగ్గుబాటి, రావు రమేశ్, రోహిణి మొల్లేటి ఇతర పాత్రలు పోషిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన వె÷-టటైయాన్ టైటిల్ టీజర్ నెట్టింట వైరల్ అవుతోంది.





# హరిహరవీరమల్లులో అనుపమ్ ఖేర్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'హరి హర వీరమల్లు' పై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ పీరియాడికల్ యాక్షన్ చిత్రానికి మరో అదనపు ఆకర్షణ తోడైంది. లెజెండరీ నటులలో ఒకరైన అనుపమ్ ఖేర్ హరి హర వీరమల్లు'లో భాగమయ్యారు. ఈ చిత్రంలో ఆయన అత్యంత విలువైన పాత్ర పోషిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా లెజెండరీ నటుడు అనుపమ్ ఖేర్ తో తెరను పంచుకోబోతున్నారు. ఈ ఇద్దరు అగ్ర నటుల కలయికలో వచ్చే సన్నివేశాలు సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, అభిమానులను ఎంతగానో అలరిస్తాయని నిర్మాతలు చెబుతున్నారు. 'హరి హర వీరమల్లు' చిత్రం జీవితాంతం గుర్తుండిపోయే మధురానుభూతిని అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు' చిత్ర దర్శకత్వ బాధ్యతలను తీసుకొని, సినిమాపై అంచనాలను పెంచే ప్రత్యేక టీజర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పవన్ కళ్యాణ్ అభిమానులు, ప్రత్యేక టీజర్ విశేషంగా ఆకట్టుకోవడంతో, రెట్టింపు ఉత్సాహంతో మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఛాయాగ్రాహకుడు మనోజ్ పరమహంస ఈ చిత్రం యొక్క మిగిలిన భాగం చిత్రీకరణ పూర్తి చేయడం కోసం సాంకేతికత బృందంలో చేరారు. లెజెండరీ కళా దర్శకుడు తోట తరణి మరియు వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్, బాహుబలి ఫేమ్ శ్రీనివాస్ మోహన్ వంటి దిగ్గజాలు ఈ అద్భుత చిత్రం కోసం పని చేస్తున్నారు. ఏ.ఎం.రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ.దయాకర్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే మిగిలిన భాగం చిత్రీకరణను ప్రారంభించనున్నారు. ప్రస్తుతం చిత్రబృందం లొకేషన్ల వేటలో ఉంది. మరోవైపు నిర్మాణానంతర పనులు ప్రారంభించారు. వీఎఫ్ఎక్స్ పనులు జరుగుతున్నాయి. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. 'హరి హర వీరమల్లు పార్ట్-1: స్వోర్డ్ లబ స్పిరిట్' త్వరలో విడుదల కానుంది. మరిన్ని వివరాలను నిర్మాతలు త్వరలో వెల్లడించనున్నారు.

# ఆ కథ నాకోసమే రాసినట్లుగా ఉంది: తాప్సీ

హసీన్ దిల్‌రుబా'తో 2021లో విజయాన్ని అందుకున్నారు నటి తాప్సీ ఇప్పుడు దీనికి కొనసాగింపుగా తెరకెక్కిన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' విడుదలకు సిద్ధంగా ఉంది. ఈనేపథ్యంలోనే తాప్సీ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. 'హసీన్ దిల్‌రుబా'లో హీరోయిన్ పాత్ర కోసం మొదట వేరే నటిని అనుకున్నారని చెప్పారు. అనుకోని కారణాల వల్ల ఆమె సినిమాలో నటించకపోవడంతో.. తాను ఆ ప్రాజెక్ట్‌లో భాగమయ్యానని చెప్పారు. తానొక విభిన్నమైన కథతో సినిమా చేయాలనుకుంటున్నానని దర్శకురాలు కనికా ధిల్లాన్ ఓసారి నాకు చెప్పారు. ఆ కథ వినేందుకు నేనెంతో ఆసక్తిగా ఉన్నానని ఆమెకు తెలియజేశా. అదే సమయంలో నేను వేరే సినిమా షూటింగ్‌లో బిజీ అయ్యా. ఆ షూట్ పూర్తయ్యేసరికి.. కనికా వేరే నటిని సంప్రదించినట్లు తెలిసింది. వారిద్దరి మధ్య ఒప్పందం కుదిరిందని త్వరలో ఆ సినిమా పట్టాలెక్కనున్నట్లు వార్తలు వచ్చాయి. కొన్ని నెలల తర్వాత కనికా ఫోన్ చేసి.. ఎందుకు? ఏమిటి? అని ప్రశ్నించకుండా స్క్రిప్ట్ నరేషన్ కోసం ఆఫీస్‌కు రమ్మని పిలిచింది. స్క్రిప్ట్ విన్న వెంటనే ఈ కథ నాకోసమే రాసినట్లు అనిపించింది. వెంటనే ఆ ప్రాజెక్ట్‌కు ఓకే చెప్పా' అని తాప్సీ చెప్పారు. ఇందులో తాప్సీ నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో యాక్ట్ చేశారు. 2021లో నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడీ చిత్రానికి కొనసాగింపుగా సిద్ధమైన 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' ఆగస్టు 9న విడుదలకు సిద్ధంగా ఉంది. విక్రాంత్ మస్సే, సన్నీ కౌశల్ ప్రధాన పాత్రల్లో కనిపించనున్నారు.



# పుష్ప రాజ్ ను ఢీకొట్టాలంటే ఈమాత్రం ఉండాలి

స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'పుష్ప: ది రూల్' పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకునేలా రూపొందుతోంది. ఈ చిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ కంటెంట్ ఇప్పటికే ప్రేక్షకులలో పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేసింది. టీజర్ విడుదలైనప్పటి నుంచి సినిమా మీద మరింత ఆసక్తి పెరిగింది. ఇక సినిమాలో ప్రముఖ నటుడు ఫహాద్ ఫాసిల్ కీలకమైన పోలీస్ ఆఫీసర్ భన్వర్ సింగ్ షేకావత్ పాత్రలో కనిపించనున్నారు. సుకుమార్ రచనలో ఈసారి ఈ విలన్ మరింత పవర్ఫుల్ గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ పాత్రపై ప్రేక్షకులలో ప్రత్యేక ఆసక్తి నెలకొన్నది. ఫహాద్ ఫాసిల్ నటనకు మంచి గుర్తింపు ఉన్న నేపథ్యంలో, ఈ సినిమాలో అతని పాత్ర మరింత మలుపులు తిరిగేలా ఉండబోతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇక ఫహాద్ పుట్టిన రోజు సందర్భంగా విడుదలైన తాజా పోస్టర్ లో ఆయన ప్రతినాయకులకు భయపెట్టే రీతిలో కనిపిస్తున్నారు. ఒక చేతిలో గన్ను మరో చేతిలో గొడ్డలి పట్టుకొని ఉన్నాడు. ఈ పాత్ర మొదటి భాగంలో ఎంత విలక్షణంగా ఉందో, రెండవ భాగంలో కూడా అంతే డైనమిక్ గా ఉండబోతోందని అంచనాలు ఉన్నాయి. సుకుమార్, ఫహాద్ పాత్రను చాలా ఊహించలేని సన్నివేశాలతో నిండింపచేస్తున్నారని సమాచారం. ఫహాద్ ఫాసిల్ తనదైన శైలిలో పాత్రను పోషించడం ద్వారా ప్రేక్షకులను ఆకట్టుకుంటారని అనుమానమే లేదు. ఇప్పటికే విడుదలైన 'పుష్పా పుష్పా' అనే మొదటి పాట అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. ఈ పాటకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. అదే విధంగా, రెండవ పాట 'సూసేకి' కూడా భారీ హిట్ గా నిలిచింది. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ అందిస్తున్న సంగీతం ఇప్పటికీ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటోంది. ప్రస్తుతం సినిమా చిత్రీకరణ చివరి దశకు చేరుకుంటున్న సంగతి తెలిసిందే. రామోజీ ఫిల్మ్ సిటీలో క్లైమాక్స్ సీక్వెన్స్ షూట్ జరుగుతోంది. ఈ క్లైమాక్స్ సీన్ సుకుమార్ విజన్ ని ప్రతిబింబిస్తూ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉంటుందని చెబుతున్నారు. ఇక సినిమాను డిసెంబర్ 6 ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ కలిసి నిర్మిస్తున్నారు. నిర్మాతలు నవీన్ యెర్నేని, వై రవిశంకర్ అత్యున్నత ప్రమాణాలతో రూపొందించేందుకు కృషి చేస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ మిరెస్లో క్బెబా బ్రోజెక్ తన కెరీర్ లోనే అత్యుత్తమ పనితనాన్ని అందించనున్నారని తెలుస్తోంది. ఎస్ రామకృష్ణ, న మోనికా వంటి టెక్నీషియన్ల ప్రొడక్షన్ డిజైన్ కూడా ఈ చిత్రంలో మరింత ప్రత్యేకతను కలిగించనుంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613